## కామ్రేడ్ తాతినేని

●

జాతీయ నాయకుల పిలుపు వినటంతో ముందుకు పురికారు: యువజనులను పురికించారు. "జాతీయ యువజన సంఘాలు దాస్య విముక్తికై మార్గాలు" అని పాడారు: పాడించారు.

కామ్రేడ్ హరిశ్చంద్రతో కలసి "జాతీయవిద్యార్థి పుద్యమమును చరిత్ర కెక్కించారు. తన గేయాల ద్వారా యువజన విద్యార్థులచే వారి జాతీయ కర్తవ్యాలు గుర్తింపచేయ సమకట్టారు. కృష్ణాజిల్లాలో జాతీయ విద్యార్థి యువజనోద్యమాలు పెంపువహించుటకు ప్రధానులలో ఒకరయ్యారు. దాకొనిముక్తి, అంతటి బాల్యంలోనే, మా "తాతినేని"ని క్రమింగే సింది. పామర్రులో విద్యార్థిగావుంటూ, యింతటి పుహాదు గొప్పగేయాలు వ్రాస్తూండే. భారతదేశానికి ముందు ఎంతో సేవచేయగల దీరుని అను కున్నాం. కాని ఈ దీరుడే దూరమైపోతాడను కోలేక పోతిమి. విద్యార్థియువజనులకు ఆదర్శుడైన కామ్రేడ్ తాతినేని! ఇదే మా అశ్రుతర్పణ. నీ జీవితాశయమగు స్వాతంత్ర్యం సాధించుట ద్వారా నీ ఆత్మకు సుస్థిర శాంతి చేకూర్చుతామని జాతీయ విద్యార్థి, యువజన సంఘాలు శపథం చేస్తున్నాయి.

—కామ్రేడ్ యువ మా జోహారులు!

## ముఖ్య వార్తలు

### బెంగాల్ కలరాతో 78 వెల మరణం.

బెంగాలురాష్ట్రంలో జూలై 27 నుంచి నవంబరు 30 వరకు అంటే 4 మాసాలో 77,998 మంది మర ణించారని తన నియోజకవర్గంలోనే గెల్పుబట్టిన ఇండియామంత్రి అమెరీదొర చెప్పారు.

### రేషనింగ్.

ఫిబ్రవరి 15 లోగా ఆంధ్రదేశంలో యీ క్రింది పట్టణాల్లో రేషనింగ్ ప్రవేశపెడతారట:—1. కాకినాడ 2 పెద్దాపురం, 3. రాజమండ్రి, 4. ఏలూరు, 5. పాలకొల్లు, 6. బందరు, 7. బెజవాడ, 8. గుడివాడ, 9. గుంటూరు, 10. నరసారావుపేట. 11. ఒంగోలు. 12. తెనాలి. 13. నెల్లూరు.

### అన్నపూర్ణయ్య ఏలూరు దాటకూడదు.

మద్దూరి అన్నపూర్ణయ్యగారిపెరోల్ నెలరోజులూ ఏలూరు వదలి బైట కాలుమోదపకూడదని హుకుం.

### 225 మంది అధికలాభాలవారికి శిక్ష.

అధికలాభాలు పొందినందుకు కలకత్తాలో 226 మంది దుకాణదారులు శిక్షించబడ్డారు.

### జపానుచేతులో 30 వేలున్నారు.

జపానుచేతుల్లో 30 వేలమంది మిత్రమండలి లాతూ ఖైదీలున్నారట.

### శిస్తులు హెచ్చిస్తారు.

మద్రాసుగవర్నరుగారు తంజావూరు, గుంటూరు, శివన్నాసాలలో పన్నులు తక్కువగావున్నవి హెచ్చిస్తామని శలవిచ్చారు.

### మద్రాసులో 56 మందికి శిక్ష.

మద్రాసులో డిసెంబరు 3 తేదిన గాంధేయులు అక్రమంగా సభ జరిపారని 56 మందిని శిక్షించారు.

### 186 ఏండ్ల యువకుని మరణం.

బర్ద్వాన్ జిల్లాలో 136 సం౹౹ల వయస్సుగల యువకుడు ముస్టీ విలాయత్‌హుస్సేన్ పాపం! ఇటీవలనే మరణించాడట—

### డిటెన్యూలను క్షమేపి.

డెటిన్యూలను క్షమేపి విడుదలచేస్తామని 8 తేది ఆంధ్ర రైతునాయకులు శ్రీ భారతీదేవి ప్రవృతుల యింటర్వ్యూలో ప్రభుత్వం అన్నది.

### 160 తులాల బరువు.

పోస్టల్ పార్సెల్బరువు 160 తులాలకు మించరాదని ప్రభుత్వ ఉత్తర్వు.

## గుండ్లపాలెం మర్డరుకేసు తోసివేశారు

గుండ్లపాలెం, యర్రంరెడ్డి రామిరెడ్డిని 16-5-43 తేది రాత్రి మద్రాసురోడ్డు 1 మైలులో ఖూనీచేసిన సందర్భంలో అలూరు సెంగారెడ్డి వగైరా 4 గురి మీద మోపబడిన కేసు నిన్నటిదినం (24 తేది) జిల్లా జడ్జి ముద్దాయి నిర్దోషులని తీర్పుచెప్పిరి. ముద్దాయి పక్షమున వకీలు సంగం జానకిరామయ్యగారు వాదించిరి.

## విష చికిత్సలు

—చిలకపాటి శ్రీరామాచార్యులు.

### పాముకాటు విషమునకు.

వెంపలిగింజలను అవుమజ్జిగతోనూరి త్రాగింది నను. గోరింటవేళ్లు-చిట్టివేళ్లు వీని కషాయములో శేనెను చేర్చి త్రాగినను. కొండ, పిప్పళ్లు మరియు ముల దూర్జమును అవుపేడ రసముచే నూరి అంజనము వేసినను పాముకాటు విషము హరించును. ఎలుక కరచిన ఆరుమాసములకు మామిడికాయ తిన రాదు.

### తేలు విషమునకు

మంచుమించెరు దీపములోని పసుపును పూసినచో తేలువిషము హరించును.

### అన్ని విషములకు.

కొండ కాలాను తెల్లనిగుర్జపేరిలో ముద్ద చేసి కట్టుకొనిన విషదోషములన్ని హరించును. మరియు తెల్లగలిజేరువేరును పుష్యమీనక్షత్రమునకేటితోనూరి త్రాగినచోగూడ విషదోషములన్నియు హరించును.

## కుల్లూరు • పాదుక

12 తేది 'పాదుక' సందర్భములో సామాజికులు ప్రథమంలో దర్శకులును. పి తత్కాల సందాన కర్తయునగు దరిమురుగు కామయ్యశివగారిని గురుపూజ గావించిన సమయమున కవిగారు ఈ క్రిందివిధమున సామాజికుల నాశీర్వదించిరి.

గీ౹౹ రసికు లలనాటి నాయకరాజు లౌర!
చరితలకు నెక్కె మధుర తంజాపురాలు
వారి సంతతులై నేటి వారు, పేరు
లేని తెలగులు పో! లజ్జలేనివారు.

సీ౹౹ కవితా సంగీతాదిక
వివిధ కళాశిల్పులై, నవీనాశయులై
యువకులు కుల్లూర స్వయ గౌ
రవముగా నిలబెట్టుకొందురా యనిపించిరా


గూడూరులో

### పెంకుటిల్లు-చోటు

### అమ్మకం

సుమారు 18 అంకణముల పెంకుటిల్లు దానితోటి 120 అంకణముల ఖాళీ స్థలం గూడూరు తమ్మిశెట్టి గుంటకు తూర్పువైపు దిరిశేపల్లివారి వీధిలోనివి విక్రయించబడును.

వివరాలకు :—

బుర్రా సుబ్రహ్మణ్యంశెట్టి,
దిరిశేపల్లివారి వీధి
గూడూరు.



### షావుకార్లకు కొక సందేశము

❊

మేలు మధ్యం రకముల చీట్ల పేకలు పలుయువారు లోకు ధర వివరము లకు వ్రాయండి !—

కావలి బ్రదర్సు, గూడూరు.



PURE Guaranteed COFFEE

Sakamma's Coffee

INVITING AROMA
DELICIOUS FLAVOUR
TELEGRAMS: COFFEE BANGALORE
TELEPHONE: 2483

SAKAMMA'S COFFEE WORKS
BASAVANGUDI P. O. BANGALORE

Nellore Agents:

NARASIMHAM & CO.,
Trunk Road, NELLORE.



నెల్లూరు　వినాయకహాలులో

★ రెండవ వారం ★




ఇంగ్లీషు డాన్సు—అద్భుత హాస్యము.

రేట్లు:—1-2-0, 0-9-0, 0-6-6, 0-4-6, 0-3-0, 0-2-3.

☞ సోమవారం సినిమావుండదు.



## తగ్గింపు ధరలు

ఇప్పుడున్న రకములు మరల లభించవు
త్వరపడుడు - కొద్దిరోజులవరకే.

| ఇంగ్లీషు రకాలు | | | | | రూ. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|---|
| జీడి వాయిల్ | గ 1-8 | | | | 2 | 8 | 0 |
| ఇంగ్లీషు వాయిల్ | ,, | | | | 2 | 8 | 0 |
| ఆర్‌గండి ప్రింటు | ,, | | | | 4 | 4 | 0 |
| టు ట్రాల్ | ,, | | | | 4 | 4 | 0 |
| ఫర్‌గూషన్ | ,, | | | | 4 | 8 | 0 |
| ప్లెయిన్ ఆర్గండీ | ,, | | | | 2 | 6 | 0 |
| గ్లాస్కోమల్ | ,, | | | | 1 | 8 | 0 |
| **మిల్లు రకాలు** | | | | | | | |
| ఆర్గండి ప్రింటు 45" | ,, | | | | 3 | 6 | 0 |
| మస్రయిజ్ కలరు | ,, | | | | 0 | 15 | 0 |
| కాలికో & మిల్లు చీటీలు | ,, | 0 | 9 | 0 | 0 | 10 | 0 |
| ప్రింటు చీరెలు | ,, | 1 | 8 | 0 | 1 | 10 | 0 |
| మిల్లు షర్టింగు | ,, | 0 | 10 | 0 | 0 | 8 | 0 |
| బెంగ్లూరు షర్టింగ్ | ,, | | | | 1 | 8 | 0 |

ఇవే కావు! ప్రతిరకంలో గూడ తగ్గింపే!

ట్రంకురోడ్డు,　**భారతీ మార్టు**　నెల్లూరు


### నెల్లూరు బజారు ధరలు.

మొలగొలుకులు షష్టి 1-8 146 నుండి 150 వరకు
రెండవ 　　,, 　　108-8-0
పొన్నలు 　　,, 　　115-0-0
రాగులు 　　,, 　　185-0-0
బంగారు పవరు (మద్రాసురేటు) రు 49-8-0
వెండి తులం ,, 　　1-5-0

రాపూరు

27, 28 తేదులలో రాపూరుపేటలో 11వ ఆంధ్ర రాష్ట్ర మహాసభ మహానీయ శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారి అధ్యక్షతన జరుగుచున్నది. పరి. బాలగోపాలస్వామి అయ్యంగారు ప్రారంభోపన్యాసకులు. కిసనోపాలు కాముతలేక గృహపరిశ్రమల ప్రదర్శనమును యుత. నారాయణస్వామిగారు, పంత్ర ప్రదర్శనమును గాదెర్లవు అధ్యక్షులు. అగ్నిమాగారున్న ప్రారంభించెదరు.

## గ్రామ సీమలు

కోవూరు:—8 తేది మార్కండేయ పాఠశాల సారస్వతసంఘ వార్షికోత్సవం సీనియర్ డిప్టి కలా. నారాయణరెడ్డిగారి అధ్యక్షతన దిగ్విజయంగా జరిగింది. చాలామంది పెద్దలొచ్చారు. ఈ సంఘానికి సాలుకు రు 10 లు విరాళము వాగ్దానంజేశారు అధ్యక్షులవారు. వసుస్తే. —హె. మా.

దర్శి:— యుద్ధకాంక్ష ప్రోదంతో చరిచేంద్ర మునసబు యింస్లు తగులబెట్టారట— పెద్దిశెట్టిగారి ప్రోత్సాహంతో కురిచేడులో నాగూరుమీరాసాహెబ్ దర్గానిర్మాణం, పేదల అన్నదానం జరుగుతున్నది. —బి. వి.

కందుకూరు:—స్పెషలాపీసరుచర్య ఏమీ బాగులేదు. రైతులు తెచ్చిన అర్జీలను మోస్తున్నా తీసుకోకపోవటమేమిటి? సాయంత్రం ఆ అర్జీలతెచ్చినవారున్నా పంపటమేమిటి? మారేదియోచరిత్ర సింగన్న అద్దంకికి పోయివచ్చినట్లుంటుంది. మా పెనలాపీసరు ఎప్పుడేస్తారో ఎప్పుడాపుతారో దేముని కెరుక? అక్కడ గడియారము, నోటీసుబోర్డున్నా వుండే పెరుస్తుము. ఇంతహా మా దురదృష్టం. —స్వ. వి.

నాయుడుపేట:—వాకచర్ల వెంకటసర్వయ్యగారు బస్తరు విక్రయిస్తున్నారు. తామంతా కొనవచ్చును. —కాంగ్రెస్‌వాలా.

గూడూరు 'చంద్రకళ'కు సవరణ.

తే 17-12-43 ది గల మీ పత్రికలో దిక్కులేని పిచ్చిదాని బిడ్డ "చంద్రకళ"ను గూడూరు మిషనరీలు పెంచుచున్నట్లు వ్రాయబడినది. యిది పొరపాటు. నాయొక్క ప్రయత్నముచే ఏర్పడిన అనాథశరణాలయము తరపున యీ బిడ్డ పెరుగుచున్నది. చిరకాలమునుండి "ప్రపంచ ఏకైకసంస్థ" (All of Universal religion) ను స్థాపించుసద్దేశమును దేవుడు యీబిడ్డద్వారా ఫలింపజేసినందుకు నేను ధన్యుడను. యీ అనాథశరణాలయ భవన నిర్మాణమునకు నెలసరిచందా పట్టిన్ని, యీఆలయమును నడుపుటకు ప్రత్యేకనిధిన్ని నియమింపబడినవి. తగుధనసహాయంచేయుదురని ఎల్లరకు నా వందనములు.

గూడూరు. కె. రామచంద్రరావు.

సర్ రిపబ్లిక్.

### సర్వేపల్లి ప్రాంతం

యుద్ధ దాంస్ల తిరునాళ్ల:—నిడుగుంటపాళెం వారు యె 1 కి రు 20 లు వంతున అందరూ యిచ్చారట. ఇనకపాళెంవారు పేదలనెత్తిన బరువుండా పెద్దలే సరుదుకున్నారు. అంటే 2 యకరాలకు పైబడ్డవారే యిచ్చారన్నమాట. ఈదగాలి, ఇడిమేపల్లియ 1 కి రు 10 ల వంతునని, గురివిందపూడి వైశ్యోత్తరులవద్ద యె 1 కి రు 20 లని. పూడిపర్తి వేలవంక చెప్పేదెవ్వటికి పెన్నపూన బడ్డదని తెలుస్తుంది. సర్వేపల్లి విషయం యె 1 కి 30 లు వచ్చెన, కలిగిన వారేమో యిచ్చారు. లేనివారు నానాగడ్డితింటున్నారు. ఈమాటంటే యుద్ధానికి వ్యతిరేకులని మాదుంప

## విడుదలకునిరీక్షించండి!



తారాగణం

- నాగయ్య
- నారాయణరావు
- కమలాకోట్నీస్
- బుష్యేంద్రమణి
- లంక సత్యం
- గరుడాచారి

మాటలు : పాటలు :

సముద్రాల రాఘవాచార్య

ఆమె పైకి అడదానిలాగా కన్పడుతున్నా ఆమె పోకడలన్నీ మగవాడివిలాగా ఉంటాయి—

ఆమె చెంచువాళ్లకు రాణి. ఆమెకు రాజులేడు. మానవ మాత్రుడు ఆమెకు రాజు కాకపోవచ్చుగాని భగవంతుడో మరి?.........

అహోబిల నారసింహుడే ఆమెకు ప్రణయ మంత్రం ఉపదేశించాడు. చరిత్రాత్మకమైన ఆతని లీలాగానమే.

తమిళనాడు టాకీస్ వారి

# చెంచులక్ష్మి

దర్శకుడు — ఎస్. సౌందరరాజన్

తెంపుతారేమో? మా యభిప్రాయం అదికాదు. ఉన్నవారిదగ్గర కలిగా వసూలుజేసి, అప్పు నప్పులతో మునిగిపొయ్యే పేదబిక్కిని వదిలిపెట్టమని. ప్రభుత్వ అభిప్రాయంగూడా అదేగదా? పై అధికారులు దీన్ని గమనించకుంటే పల్లెల్లోమహాఘోషపైలుదేరుతుంది. —బి. వి.

### టర్కీ భూకంపం.

నవంబరు 20 తేదిన టర్కీలో వచ్చిన భూకంపంలో 2716 మంది మరణం. 4405 మందికి గాయాలు, వేలకొలది యిండ్లు నాశనం అయినవని ప్రకృతిమాత అంటున్నది.

### అండమాన్ రాజా.

అండమానుదీవులకు సుభాస్‌బాబును రాజును చేసినట్లు సివిల్ మిలిటరీ గజెట్ అంటుంది. ఈ దాతృత్వం "అత్తసొత్తును అల్లుడు దానంజేసినట్లుం"ది. ఇంగ్లండులో ఆకాశమంతా విమానాలమూలాన నడిచేవాళ్లులేక కొన్ని రైళ్లలపేకారట.


*A Man cried at the meeting of fourroads.*
CONSULT **WHY ?**



MAN OF WONDER NOW IN NELLORE

Prof. GO-WIN-DONE

B. A; S. M, D; M. I. B. M. (U. S. A.) AFRICA

(YOGASASTRY AND PSYCHIC HEALER)

HOLY PREDICTOR AND BLESSOR

Consult now. Clear your doubts. Heal your diseases through Yogic Treatment. End your worries.

**The Famous International Astro Palmistry**

(Western & Eastern Methods)

***378 Trunk Road*** Near Komala Vilas ***NELLORE.***

CHARGES:— 2—0; 5—0; 10—0; 25—0; 99—0; 201—0.

OFFICE OPEN THROUGHOUT DAY

హస్తరేఖ నిపుణులు

జాతకం - జోస్యం - సాముద్రిక లక్షణం - అన్నియు—పరీక్షించుకొనవచ్చును గోటు వారు రావచ్చును.



ప్రొఫెసర్ మనోతత్వ మహర్షి

బి. ఎ., యస్, యం. డి., యం. ఐ. బి. యం (యు. ఎస్. ఎ) ఆఫ్రికా.

378 ట్రంకురోడ్డు — కోమలవిలాస్ ప్రక్కన — నెల్లూరు.

★

మీదినములు కండ్లుతెరచి చూచుకొనండి. సందేహములు తీర్చుకొనండి.

యోగచికిత్స - మానసిక ప్రభావమువల్ల - వనమూలికలవల్ల - మీబాధలు మరల రాకుండా నివారించుకోండి. పోస్టుద్వారాగూడ అన్నియు తెలిసికోవచ్చు - వ్యాధుల నివారించుకోవచ్చు.

ఆఫీసు : దినమంతయు తెరచి యుండును.

రేట్లు: రూ. 2-0, 5-0, 10-0, 25-0, 99-0, 201-0.


Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168, Danduvari St., Nellore (S. I.)